

https://epaper.agranetha.com
RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక
Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ | సంపుటి : 09 | సంచిక : 168 | జీలు : 4 | వెల: రూ : 2 | శనివారం, 24 ఆగస్టు 2024

# గ్రామసభలను రాజకీయ వేదికగా మార్చుకున్న కూటమి ప్రభుత్వం..



## 13వేలకు పైగా పంచాయతీల్లో..

**అగ్రనేత** న్యూస్ : ఏపీలో గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించింది కూటమి ప్రభుత్వం. ఏకంగా 13వేల 326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభలు పెట్టారు. కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో సీఎం చంద్రబాబు, అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం మైసూరావారిపల్లెలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గ్రామ సభలు ప్రారంభించారు. జగన్ పాలనను విమర్శించడానికి గ్రామసభలను వేదికగా మార్చుకుంది కూటమి ప్రభుత్వం. వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో 17వేల 500 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు, 10 వేల కిలోమీటర్ల సిమెంట్ డ్రైనేజీలు, 2,500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు సీఎం చంద్రబాబు. పశువుల షెడ్ల కోసం ఆర్థిక సాయం, చెత్త నుంచి సంపద సృష్టి, గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, పట్టణ పేదలకు రెండు సెంట్ల భూమి ఇస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఒకప్పుడు సీఎం వస్తున్నారంటే ఎలాంటి పరిస్థితులు ఉండేవో.. ఇప్పుడెలా ఉందో గమనించాలని ప్రజలను కోరారు సీఎం చంద్రబాబు. నిజానికి 70 శాతం సర్పంచ్‌లు వైసీపీకి చెందిన వారే. టీడీపీ, జనసేన, బీజేపీ సర్పంచ్‌లు 30 శాతం ఉంటారని అంచనా. అయినా సరే.. గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాజకీయాలను పక్కనపెట్టామన్నారు పవన్ కల్యాణ్. అవసరమైతే గూండా యాక్ట్ తీసుకొస్తామంటూ సంచలన స్టేట్‌మెంట్ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇకపై ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఐదేళ్లలో 20 సార్లు ఇలాంటి గ్రామసభలు నిర్వహిస్తామంటోంది ప్రభుత్వం.

# తెలంగాణ గురుకుల పీఈటీ

## పోస్టులకు తుది ఎంపిక జాబితా వెల్లడి




హైదరాబాద్, ఆగస్టు 23: తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ–ప్రకటన నం.16/2017) పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలు టీజీపీఎస్సీ విడుదల చేసింది. దీంతో ఏడేళ్లుగా న్యాయ వివాదాల్లో చిక్కుకున్న ఈ పోస్టులకు ఎట్టకేలకు మోక్షలం లభించినట్లైంది. మొత్తం 594 మంది అభ్యర్థులతో ప్రాథమిక ఎంపిక జాబితాను టీజీపీఎస్సీ ప్రకటించింది. టీజీపీఎస్సీ అప్పట్లో జారీ చేసిన నోటిఫికేషన్‌లోని నిబంధన 6–ఏ ప్రకారం ఎవరైనా అభ్యర్థులు పోస్టును స్వచ్ఛందంగా వదులుకునేందుకు అవకాశం ఇచ్చింది. అందుకు ఆగస్టు 22 నుంచి 24 వరకు రీలింక్వెష్‌మెంట్ సదుపాయం అధికారిక వెబ్‌సైట్‌లో కల్పించింది. సంక్షేమ గురుకులాల్లో 616 పీఈటీ పోస్టుల భర్తీకి 2017లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో మైనార్టీ గురుకులాల్లో 194, ఎస్సీ గురుకులాల్లో 182, బీసీ గురుకులాల్లో 135, గిరిజన గురుకుల సొసైటీలో 83, సాధారణ గురుకులాల్లో 22 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్షలు కూడా నిర్వహించింది. కానీ ఆ తర్వాత విద్యార్హతలు, సాంకేతిక కారణాల వల్ల న్యాయ వివాదాలు తలెత్తాయి. ఆ వివాదాలన్నింటినీ ఇటీవల పరిష్కరించిన కమిషన్ 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితాను ప్రకటించింది. సర్టిఫికేట్ వెరిఫికేషన్ ముందే అభ్యర్థుల నుంచి సొసైటీల వారీగా ఆప్షన్లు తీసుకుంది. ఆ ఆప్షన్ల ప్రకారం తుది ఫలితాలు వెల్లడించింది.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో త్వరలో భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. దాదాపు 11 వేల అంగన్‌వాడీ పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాగే 15 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లే (నర్సరీ) స్కూళ్లు ప్రారంభించనున్నట్లు ఆమె వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 35,700 వేల అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. వాటిల్లో కొత్తగా 15 వేల వరకు నర్సరీ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆంగ్ల బోధన, ఇతర అంశాలపై ఇప్పటికే శిక్షణ కూడా పూర్తి చేశారు. ప్లే స్కూళ్లను ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాల్లోనే నిర్వహిస్తామని గతంలో మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు త్వరలో నియామకాలకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశం ఉంది.

# మరో 2 రోజులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు



హైదరాబాద్, ఆగస్టు 23: తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచి కొడుతున్నాయి. మరో 2 రోజులపాటు వర్షాలు కురువనున్నట్టు వాతావరణశాఖ వెల్లడించింది. సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతుంది. గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రాగాల 2 రోజులలో తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. తెలంగాణలో మంచిర్యాల, నిర్మల్, సిరిసిల్ల, కుమ్రంభీం ఆసిఫాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వానలు కురవనున్నాయి. ఈ జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో వనపర్తి జిల్లా రేవెల్లిలో అత్యధికంగా 9.65 సెం.మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. మరోవైపు వర్షాల దాటికి రాష్ట్రంలో డెంగ్యూ జ్వరాలు గరిష్టంగా ప్రబలుతున్నాయి. జూలై 1 నుంచి ఆగస్టు 18 మధ్యకాలంలో రాష్ట్రంలో మూడువేలకు పైగా డెంగీ కేసులు నమోదయ్యాయి. ఇక దేశంలో 32 వేల కేసులు నమోదయ్యాయి. అంటే జాతీయ స్థాయితో పోలిస్తే రాష్ట్రంలో కేసులు పదిశాతం మేర ఉన్నయాన్నమాట. అందులో అత్యధిక కేసులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉండటం గమనార్హం. డెంగీతో పాటు ఇతర సీజనల్ వ్యాధులూ వ్యాపిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రోగులతో సర్కారు దవాఖానలు కిక్కిరిసిపోతున్నాయి. వైద్యపరీక్షల కిట్ల కొరత కారణంగా బాధితులను ప్రైవేటు కేంద్రాలకు పంపిస్తున్నారు. గడచిన 24 గంటల వ్యవధిలో కామారెడ్డి, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, సూర్యాపేట, సిద్ధిపేట జిల్లాలలో డెంగీ జ్వరాల తీవ్రతకు గురై ఐదుగురు మృత్యువాత పడ్డారు.

# ఇది కరోనా కన్నా డేంజరస్



**అగ్రనేత** న్యూస్: మంకీ పాక్స్‌పై %ఔనూ% హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోదీ అలర్టయ్యారు. మంకీపాక్స్‌ను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధతపై ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలని, అందుకు అవసం–మైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే వేల సంఖ్యలో మంకీ పాక్స్ కేసులు నమోదవ్వగా 5 వందలకు పైగా మృతి చెందారు. అయితే భారత్‌లో ప్రస్తుతానికి ఎంపాక్స్ కేసులు నమోదు కాలేదు. అయినప్పటికీ %ఔనూ% సూచనల దృష్ట్యా వ్యాధి వ్యాప్తి నివారణకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటామని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అన్ని విమానాశ్రయాలు, ఓడరేవులు, గ్రౌండ్ క్రాసింగ్‌లలోని ఆరోగ్య విభాగాలను అప్రమత్తం చేసింది. మంకీపాక్స్ ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలను వణికిస్తోంది. కరోనా తర్వాత అంతటి రేంజ్ లో భయానకంగా ఈ వ్యాధి మారింది. మంకీపాక్స్ వైరస్ ప్రపంచ దేశాలకు విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. తాజాగా ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ ఏజెన్సీ తెలిపిన లెక్కల ప్రకారం జనవరి నుంచి ఆఫ్రికాలో ఎంపాక్స్ కేసులు 18,737కు చేరినట్లు, మృతుల సంఖ్య 541కు చేరినట్లు తెలుస్తోంది. తొలుత ఆఫ్రికాకే పరిమితమైన ఈ ప్రాణాంతక వైరస్ క్రమంగా ప్రపంచమంతా వేగంగా వ్యాపిస్తోందని, అప్రమత్తంగా లేకుంటే ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని %ఔనూ% హెచ్చరికలు జారీ చేసింది. గతంలో కూడా మంకీపాక్స్ వై–రస్ వెలుగు చూసినప్పటికీ ఈసారి మరింత ప్రమాదకరంగా మారే ప్రమాదం పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అలర్ట్ జారీ చేసింది. ఆఫ్రికా దేశాలతో పాటు మన పక్క దేశం పాకిస్థాన్‌లోనూ ఎంపాక్స్ కేసులు గుర్తించినట్లు %ఔనూ% ప్రకటించడంతో టెన్షన్ మరింత ఎక్కువైంది.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు జెట్ట కిషోర్



ఉప్పల్, ఆగస్టు 23 ( అగ్రనేత ): ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా జెట్ట కిషోర్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ని శుక్రవారం మర్యదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెట్ట కిషోర్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ , మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు సుక్క కిరణ్, చింతల నరసింహా రెడ్డి, అలెగ్జాండర్, గౌరిగే ఐలేష్, శ్రీనివాస్ చారి, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూత్కూరి రాము, బోరంపేట రాము, ఆనంద్, అనిల్ రెడ్డి, బాలరాజు తదితరులు



పాల్గొన్నారు.

# మరోసారి ఉప్పల్ కు భారీగా నిధులు మంజూరు




**-రూ.6 కోట్లతో నల్ల చెరువు అభివృద్ధి, పరిరక్షణ పనులు**
**-సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, ఆగస్టు 23( అగ్రనేత ):** ఉప్పల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధి, పరిరక్షణకు మరో రూ.6 కోట్ల నిధులు త్వరలోనే మంజూరు కానున్నాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం భారీగా నిధులు కేటాయిస్తునందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సుందరీకరణ, వాకర్స్ ట్రాక్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఉప్పల్ నల్ల చెరువు అభివృద్ధి, పరిరక్షణకు పరమేశ్వర్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్న విషయం తెలిసిందే. త్వరలోనే నల్ల చెరువులో గుర్రపుడెక్క తొలగింపు, రిటైనింగ్ వాల్ నిర్మాణం, సుందరికరణ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు పనులు చేపట్టనున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ని పరమేశ్వర్ రెడ్డి కోరారు.

# ఉప్పల్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తాంఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, ఆగస్టు 23( అగ్రనేత ): ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని భవాని నగర్ లో 18 లక్ష ల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు శంకు స్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏఈ కీర్తి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం: విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రాంరెడ్డి



హబ్సిగూడ, ఆగస్టు 23 ( అగ్రనేత ): హబ్సిగూడ సెక్షన్ పరిధిలో ఈనెల 24 వ తేదీ శనివారం శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా 11 కెవి ఐ ఎస్ ఐ ఫీడర్ పరిధిలో సీట్ నెంబర్- 8 సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏ.ఏ.ఈ.ఎన్. రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో జిఎస్ఎన్ కాలనీ జి జి కాలనీ వివి నగర్, రవీంద్ర నగర్ కాలనీ రోడ్ నెంబర్ 6 నుండి 27 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 11 కెవి గ్రీన్ హిల్స్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో గ్రీన్ హిల్స్ కాలనీ, బృందావన్ కాలనీ, స్నేహ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11 కెవి హెచ్ఎంటి ఫీడర్ ఎన్ జి ఆర్ ఐ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12:30 గంటల నుండి 1. 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో హైకోర్టు కాలనీ, బ్యాంకు కాలనీ, బాపూజీ నగర్, హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ 1 నుండి 12 వరకు, సరస్వతి నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏ.ఏ.ఈ. ఎన్. రామిరెడ్డి విజప్తి చేశారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే





**- రైతులు లేని బీఆర్ఎస్ ధర్నా? రాజకీయ ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకుల ధర్నా కాంగ్రెస్ నాయకుల వెల్లడి**
**- రుణమాఫీ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శల పై గుమ్మడిదలలో కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్**

అగ్రనేత గుమ్మడిదల న్యూస్:కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్ దే రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో మిగిలిపోతుందని స్థానిక కాంగ్రెస్ నేతలు



అన్నారు. ఈ సందర్భంగా. స్థానిక గుమ్మడిదల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింగారావు అధ్యక్షతన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చెయ్యలేదు. రైతుల మిత్తి పైసలు మాత్రమే మాఫీ చేసిందని అన్నారు. టిపిసిసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో టిఆర్ఎస్ పార్టీ చేయని పని కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని అన్నారు గత చంద్రబాబు,కేసిఆర్ ప్రభుత్వాల్లో రైతుల సంక్షేమం కోసం ఎన్నో దర్నాలు రాస్తారోకోలు లాఠీ దెబ్బలు తిన్నమన్నారు బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ కి ఎన్నికల్లో ప్రజలు ఒక్క సీటు ఇవ్వలేదని గుర్తు చేశారు మాజీ సర్పంచ్ తులసీదాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నిర్వహించిన ధర్నా, రైతులు పాల్గొనలేదని వాపోయారు. మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పది సంవత్సరాల్లో రుణమాఫీ చేయడం చేతకాలేదు కానీ ఇప్పుడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీ అంటే ఏందో చూపిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు రాజీనామా మాట నిలబెట్టుకోవాలని అన్నారు. సోలక్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ధైర్యం ఉంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు కండువా మార్చకుండా పది సంవత్సరాలు మాలాగా ప్రతిపక్షంలో ఉండండి అని ప్రశ్నించారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ మాట్లాడుతూ హరీష్ రావు నీవు మాట మీద ఉండి వెంటనే రాజీనామా చెయ్ బిఆర్ఎస్ పార్టీ లో నాయకులు ఎన్ని రోజులు ఉంటారో మీకే తెలియదు అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు సూచనల చేశారు రుణమాఫీ కాని వాళ్ళు వ్యవసాయ అధికారులను కలిస్తే రుణమాఫీ చేస్తారని ఏమైనా ఇబ్బందులు ఉంటే మేము అండగా ఉంటామని తెలిపారు రైతులు బిఆర్ఎస్ నాయకుల మాటలు విని అయోమయ పరిస్థితికి గురి కావోద్దని రైతులు ఆందోళన చేయవద్దని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టిపిసిసి మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ గౌడ్, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, వడ్డే క్రిష్ణ, మండల మాజీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, పెంటారెడ్డి మాజీ సర్పంచ్ తులసీదాస్, పడమటి లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, ఆంజనేయులు, బాలకృష్ణ, రాజిరెడ్డి, సుధాకర్, రవీందర్ రెడ్డి, నర్సిలు, సూరారం మహేష్, సందీప్, బిక్షపతి, జంగరెడ్డి, ఉమ్మడి మండలాలకు సంబంధించిన వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా నరసింహారెడ్డి కి జన సమితి నేతల సత్కారం



హైదరాబాద్, ఆగస్టు 23( అగ్రనేత ): తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి ని తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు అభినందించారు. శుక్రవారం మాసబ్ ట్యాంకులోని ఆయన చాంబర్ లో పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో కష్టపడ్డ నాయకులకు సరైన గుర్తింపు లభించిందని అన్నారు. చల్లా నరసింహారెడ్డి చైర్మన్ గా ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. చల్ల నరసింహారెడ్డి ని కలిసి అభినందించిన వారిలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, ఉపాధ్యక్షులు ఈ జైపాల్ రెడ్డి, ఎం లక్ష్మణ్, కోశాధికారి సురేష్ కుమార్, లీగల్ సెల్ కన్వీనర్ సయ్యద్ ఇస్మాయిల్, అడిగిమెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, మీడియా ఇంచార్జ్ కెవి, నాయకులు నటరాజ్, శ్రీకాంత్

# జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






కాప్రా , ఆగస్టు 23( అగ్రనేత ): విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం సాకేత్ లోని అనీష్ డిగ్రీ కళాశాలలో విశాల్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళా లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళా లు మరెన్నో ఏర్పాటు చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని ఆయన సూచించారు. జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది అన్నారు. జాబ్ మేళాలను నిరుద్యోగ యువతీ యువకులు సభ్యులను చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఏఎస్ రావు నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బండారి అఖిల్ రెడ్డి, మహేష్ గౌడ్, రహీం, కాలేజ్ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీ'లో 7 అంశాలకు ఆమోదం

ఆగస్టు 22 (అగ్రనేత న్యూస్ ) : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం నాలుగో స్టాండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఇందులో ఏడు అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. నగర అభివృద్ధికి, ప్రజలకు ఉపయుక్తమైన పనులు చేపట్టడంతో పాటు కమిటీ సభ్యులు సహకరించాలని మేయర్ కోరారు. కాగా, 4 లేన్ల బై డైరెక్షన్ ఎలివేటెడ్ కారిడార్ ఇందిరాపార్క్ నుంచి వీఎస్టీ వరకు ఎన్టీఆర్ స్టేడియం, వీఎస్టీ మెయిన్ రోడ్ అశోక్‌నగర్ జంక్షన్ ఆర్టీసీ క్రాస్ రోడ్ మీదుగా ఫ్లై ఓవర్ పనులు, బాగ్‌లింగంపల్లి జంక్షన్ నుంచి 3 లేన్ల బై డైరెక్షన్ ఎలివేటెడ్ కారిడార్ రాంనగర్ నుంచి బాగ్‌లింగంపల్లి వీఎస్టీ మీదుగా సెకండ్ లెవల్ ఇండియన్ హు మే పైప్ కో. లిమిటెడ్, వజీర్ సుల్తానా టొబాకో వరకు రోడ్డు




పనులకు సంబంధించి రివైజ్డ్ అంచనా వ్యయం రూ. 565 కోట్లు ప్రతిపాదించారు. అందులో రూ. 426 కోట్లు ఖర్చు చేశారు. గతంలో మంజూరు చేసిన రూ. 139 కోట్లు చెల్లించేందుకు పరిపాలన అనుమతుల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. స్లమ్ ఏరియాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కల్పించి, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో సీఎస్ఆర్ కింద డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్‌కు ఏడాది కాలానికి బొల్లారంలోని మోడల్ మార్కెట్ బిల్డింగ్‌కు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకునేందుకు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు అనుమతి ఇస్తూ కమిటీ ఆమోదించింది.

# అమ్మ పేరు మీద ఒక మొక్క

**–తమ అమ్మ పేరు మీద మొక్కను నాటిన పెర్కిట్ కామన్ సర్వీస్ సెంటర్ విఎల్ఈ ఆపరేటర్ లిక్కి దేవేందర్**


ఆర్మూర్ ఆగస్టు 23, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ : కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అమ్మ పేరు మీద ఒక మొక్క అనే వన మహోత్సవం లో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ ఆదేశాల మేరకు పెర్కిట్ కామన్ సర్వీస్ సెంటర్ వి ఎల్ ఈ ఆపరేటర్ లిక్కి దేవేందర్ చనిపోయిన వాళ్ళ అమ్మ పేరు మీద మొక్కను నాటడం జరిగింది. ఆ మొక్కను జాగ్రత్తగా కాపాడి పెంచుతానని ఆయన తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్యరాహిత సమాజాన్ని అందిస్తాం, వివిధ ఫ్యాక్టరీల ద్వారా, మనుషుల ద్వారా వెలువడే కార్బన్డయాక్సైడ్ లను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ మనకు అందిస్తాయి కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని,భూ మండలం పై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ,భూమి మీద పశు




పక్షాదుల నివాసం చెట్లే అని, మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని ,స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని,నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.

# ఉప్పల్ సర్కిల్ లో అక్రమ వసూళ్ల దందా..?

ఉప్పల్, ఆగస్టు 23 (అగ్రనేత ): ఉప్పల్ మున్సిపల్ సర్కిల్–2 శానిటేషన్ విభాగం ఉప్పల్ డివిజన్ లో శానిటరీ ఎస్ ఎఫ్ ఐ అక్షయ్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు పలు కిరాణా దుకాణ యజమానులు ఆరోపించారు. కిరాణా షాపులకు లైసెన్సులు ఉండాలంటూ డబ్బులు వసూలు చేసి, డబ్బులిచ్చాక ముఖం చాటేస్తున్నట్లుగా తెలిపారు. ఎస్ ఎఫ్ ఐ అక్షయ్ కు అధికారులు చెప్పినా మాట వినడం లేదని తెలుస్తోంది. అక్రమాలకు పాల్పడుతున్న అతడిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు.




# హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ప్రారంభం




ఉప్పల్, ఆగష్టు 23 (అగ్రనేత ): హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో ఆకర్షణీయమైన ఆఫర్లతో' జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్' ను ఆవిష్కరించారు. అంతర్జాతీయంగా అతిపెద్ద ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %ల% డైమండ్స్ జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ' ప్రకటించి తమ వినియోగదారులకు ఆకర్షణీయ–మైన ఆఫర్లను అందిస్తుంది. సున్నితమైన హస్తకళలతో, కాలాలకు అతీతంగా నిలిచిపోయే ఈ ఆభరణాల వేడుకలో అన్ కట్ డైమండ్ పోల్కీ మరియు రత్నాలు మొదలైనవి స్వచ్ఛమైన బంగారంలో పొదిగి, అద్భుతంగా రూపొందించబడిన ఆభరణాల శ్రేణి దర్శించే అవకాశాన్ని వినియోగదారులకు అందిస్తుంది. జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్' సందర్భంగా, వినియోగదారులు కొనుగోలు చేసే రత్నాభరణాలు మరియు అన్ కట్ డైమండ్ ఆభరణాల తరుగుపై ఫ్లాట్ 25% తగ్గింపును మరియు పోల్కీ ఆభరణాల స్టోన్ వాల్యూపై ఫ్లాట్ 25% తగ్గింపును పొందవచ్చు సంప్రదాయం మరియు సమకాలీన డిజైన్లతో అత్యంత జనాదరణ పొందిన మలబార్ బ్రాండ్లు ఎరా, ప్రీసియా మరియు విరాజ్ ఆభరణాల సేకరణలపై ఈ ప్రత్యేకమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. అదనంగా, పాత బంగారం మార్పిడిపై 0% తగ్గింపును, హామీతో కూడిన బైబ్యాక్ తో పాటు అద్భుతమైన షాపింగ్ అనుభూతిని అందిస్తుంది మలబార్ గోల్డ్ %ల% డైమండ్స్. ఈ ఆఫర్లు సెప్టెంబర్ 8, 2024 వరకు అందుబాటులో ఉంటాయని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎమ్.పి.అహమ్మద్ తెలిపారు.కేవలం 10% ముందుగా చెల్లించడంద్వారా వినియోగదారులు తమకు కావాల్సిన ఆభరణాలను అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చు ఆభరణాలను అడ్వాన్స్ బుకింగ్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసే రోజు ధర, ఈ రెండింటిలో ఏ ధర తక్కువగా ఉంటే అదే ధరను చెల్లించి ఆభరణాలు కొనుగోలు చేయవచ్చు అన్ని రకాల ఆభరణాలకు 100% హెచ్ యు ఐ డి హాల్ మార్కింగ్ తో పూర్తి స్వచ్ఛతకు హామీ ఇస్తున్న మొట్ట మొదటి ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ %ల% డైమండ్స్, మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎమ్.పి. అహమ్మద్ ఈ వేడుక గురించి మాట్లాడుతూ "మా వ్యాపార ప్రక్రియలో ప్రతి దశలో విశ్వసనీయత, పారదర్శకత మరియు నాణ్యత కొనసాగించడం ద్వారా అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల వ్యాపారిగా మలబార్ గోల్డ్ %ల% డైమండ్స్ ప్రఖ్యాతిగాంచింది.' జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ద్వారా ఆంధ్రప్రదేశ్ %ల% తెలంగాణ రాష్ట్రాల్లోని అన్ని మలబార్ షోరూ–ముల్లో మనోహరమైన ఈ ఆఫర్లు అందిస్తున్నాము, గనుల నుండి బంగారాన్ని సేకరించడం నుండి వినియోగదారులకు చేరే వరకు ఎంతో నిబద్ధతతో పారదర్శకత పాటించడం వలన బాధ్యతాయ–ుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా వినియోగదారుల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నాము" అన్నారు.

# త్రివేణి లో ఘనంగా నేషనల్ స్పేస్ డే!




అగ్రనేత న్యూస్ ప్రతినిధి దుర్గారావు : త్రివేణిలో స్పేస్ డే సందర్భంగా శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేస్తూ సంతకాల సేకరణ. స్థానిక త్రివేణి స్కూల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు చంద్రయాన్ 3 విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ శివ కీర్తన మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తల మరియు అంతరిక్షరంగా శాస్త్రవేత్తల నిరంతర కృషి ఫలితంగా చంద్రయాన్ 3 గత ఏడాది సరిగ్గా ఈ రోజే చంద్రుని మీద ల్యాండ్ అయ్యి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని చంద్రుని చేరుకున్న నాలుగో దేశంగా దక్షిణ ధ్రువంలో ల్యాండ్ అయిన మొదటి దేశంగా నిలబెట్టి అంతర్జాతీయంగా భారతదేశాన్ని సమున్నత స్థాయిలో నిలబెట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఓ వెంకట్రావు విద్యార్థులతో జయహో ఇస్రో జయహో భారత్ అంటూ విద్యార్థులు యువత ఈ స్ఫూర్తితో భారతదేశాన్ని మరింత ప్రగతి పథంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. త్రివేణి స్కూల్ సైన్స్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ టచ్చింగ్ లైఫ్ వైల్డ్ టచింగ్ ది మూన్ ఇండియాస్ స్పేస్ సాగా అనే నినాదంతో అంతరిక్షంలో భారత్ మరిన్ని విజయాలు సాధించి వాటి ఫలితాలు ప్రజలకు చేరాలని భారత్ రాబోయే అంతరిక్ష ప్రయోగాలలో ప్రపంచానికే మార్గదర్శి అవుతుందని ఆకాంక్షిస్తూ మొట్టమొదటి జాతీ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీసుధ సి ఆర్ ఓ వెంకట్రావు సి ఎస్ ఓ సుబ్బారావు,క్యాంపస్ ఇన్చార్జి క్రాంతి, త్రివేణి సైన్స్ క్లబ్ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫైనాన్సియల్ లిటరసి పై సర్టిఫికెట్ కోర్స్




3 నెలల సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించిన ప్రిన్సిపల్ డా.కె.హుస్సేన్

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు ఫ్ట్క. మరియ.సీల్ ఫైనాన్సియల్ లిటరసీ పై సర్టిఫికెట్ కోర్సను శుక్రవారం ప్రారంభించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థిక అక్షరాస్యతను కల్పించడం ఈ కోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ప్రిన్సిపల్ డా.కె.హుస్సేన్ తెలిపారు. ఈ కోర్సులో భాగంగా ఉమెన్ ఇంట్రెప్రెనేర్షిప్ పై రిసోర్స్ పర్సన్ షేక్ సుభాని అవగాహన కల్పంచారు. ఈ కోర్స్ యొక్క కాల వ్యవది మూడు నెలలు ఉంటుందని మరియు ఈ కోర్స్ ను పూర్తి చేస్తే మంచి భవిష్యత్ ఉంటుందని హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ డా.బి.శరత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఇక్ఆసీ.కోఆర్డినేటర్ డా.యన్.తిరువ–ల్ రెడ్డి , కామర్స్ అధ్యాపకులు డా.సి.చంద్రశేఖర్, బి.శ్రీనివాస్ , పి.హరిత మరియు టెస్క్. మెంటార్ అంజయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతరం శాస్త్ర సాంకేతికతను, విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి





**– గూడూరు శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ ఆకాంక్ష**
**– జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా అంతరిక్ష విశేషాల ఎగ్జిబిషన్ ప్రారంభం**
**– గూడులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో మూడు రోజుల పాటు జరగనున్న ప్రత్యేక ఎగ్జిబిషన్**

గూడూరు, 23 ఆగస్టు 2024 అగ్రనేత: యువతరం శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత స్థితికి ఎదగాలని గూడూరు శాసనసభ్యులు శ్రీ పాశిం సునీల్ కుమార్ ఆకాంక్షించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా అంతరిక్ష దినోత్సవం జరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ లోని గూడూరును భారత ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణ కోసం ఎంపిక చేయటం ఆనందదాయకమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో యువతరం చైతన్యవంతం కావాలని, సమాజంలో ఇప్పటికీ అక్కడక్కడ కనిపిస్తున్న మూఢ నమ్మకాలు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమానికి విచ్చేసిన షార్ పూర్వ శాస్త్రవేత్త శ్రీ విశ్వనాథ శర్మ గారు మాట్లాడుతూ ఒకప్పుడు విదేశాల సహకారంతో అంతరిక్ష ప్రయోగాలు చేసే స్థాయి నుంచి, ఇప్పుడు విదేశాలకు సహకారం అందించే స్థాయికి అంతరిక్ష రంగంలో భారత్ ఎదిగిందని, ఈ నేపథ్యంలో అంతరిక్ష రంగంలో విస్తృత అవకాశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడూ, చంద్రయాన్ –3 ప్రయోగం విజయవంతమైన ఆగస్టు 23ను భారత ప్రభుత్వం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయమని, మొదటి కార్యక్రమాన్ని చారిత్రక విశేషం ఉన్న గూడూరులోని దువ్వూరు రమ–ణమ్మ మహిళా కళాశాలలో నిర్వహించటం ఆనందదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులకు అంతరిక్ష విశేషాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గౌరవ శా–సనసభ్యులు బహుమతి ప్రదానం చేశారు. ప్రభుత్వం తరుపున శ్రీ విశ్వనాథ శర్మ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి మాధవి, డి.ఆర్.డబ్ల్యూ కళాశాల కార్యదర్శి శ్రీమతి మెహర్ మణి, కోశాధికారి శ్రీ విద్యాసాగర్ సహా గూడూరుకు చెందిన పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జయంతి వేడుకలు : ఆగస్టు 26, 2024న ఒక గొప్ప కార్యక్రమం

ఈ కార్యక్రమం నాగారంలోని శివాలయం ఆలయంలో ప్రారంభమై నాగారంలోని సెరినిటి పాఠశాలలో ముగుస్తుంది శ్రీకృష్ణ జయంతి మన ఆధ్యాత్మిక మరియు తాత్విక ఉపన్యాసంలో కీలకమైన వ్యక్తి అయిన శ్రీకృష్ణ జన్మను స్మరించుకుంటుంది. అతని బోధనలు కాలాన్ని అధిగమించాయి, వారి ఆధ్యాత్మిక ప్రయాణాలలో అసంఖ్యాక వ్యక్తులను ప్రేరేపించడం మరియు మార్గనిర్దేశం చేయడం కొనసాగించాయి. శ్రీకృష్ణుని దివ్యమైన మరియు పూజ్యమైన మూర్తికి గౌరవసూచకంగా, ఆగస్టు 26, 2024న శ్రీకృష్ణ జయంతి వార్షిక వేడుకలను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఈవెంట్ హైలైట్ మహా శోభాయాత్ర, కృష్ణుడు, రాధ, గోపికలు, ఇతర పౌరాణిక పాత్రలు ధరించిన పిల్లలతో ఊరేగింపు. శివాలయం ఆలయం, నాగారం నుండి ప్రారంభమై ప్రధాన రహదారి రాంపల్లి గుండా వెళుతుంది మరియు సెరిని టి స్కూల్ నాగారం వద్ద ముగుస్తుంది. ఈ శోభా యాత్ర భక్తి, సాంస్కృతిక ఉత్సవాలు మరియు సమాజ స్ఫూర్తితో నిండిన స్ఫూర్తిదాయకమైన సందర్భం అని వాగ్దానం చేస్తుంది. శ్రీకృష్ణ జయంతి, విశిష్టమైన ఋషి మరియు ఆధ్యాత్మిక నాయకుడు శ్రీకృష్ణ జన్మదినాన్ని సూచిస్తుంది, భక్తులు మరియు ఆరాధకులు ఒకచోట చేరి, ఆయన బోధనలు, జీవితం మరియు ఆధ్యాత్మికత మరియు తత్వశాస్త్రానికి చేసిన కృషిని జరుపుకోవడానికి ఒక అవకాశం. ఈ సంవత్సరం వేడుకలో శ్రీకృష్ణుల జ్ఞానం యొక్క లోతైన ప్రభావాన్ని ప్రతిబింబించేలా మరియు భక్తులందరిలో ఐక్యత మరియు భక్తి భావాన్ని పెంపొందించేలా రూపొందించబడిన సంఘటనల శ్రేణి ఉంటుంది. ప్రత్యేక ప్రసాద విందు అందించబడుతుంది, ఇది శ్రీకృష్ణుడు చాంపియన్ చేసిన షైనింగ్ మరియు సమిష్టి స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది.

ఈవెంట్ వివరాలు: తేదీ: ఆగస్టు 26. 2024 సమయం: 16.00 గంటలు–21.00 గంటలు

Venue: Starting Point: Shivalayam Temple, Nagaram & concludes at Serenity School, Nagaram మరింత సమాచారం కొరకు సంప్రదించండి: 9948037908, 9490132612, 9441514840 మేము సంఘ సభ్యులందరికీ, భక్తులకు మరియు శ్రీకృష్ణుని గాఢమైన బోధనలను అన్వేషించాలనే ఆసక్తి ఉన్నవారికి హృదయపూర్వక ఆహ్వానాన్ని అందజేస్తున్నాము. మీ ఉనికి వేడుకలను మెరుగుపరచడమే కాకుండా స్పిన్చువల్ జ్ఞానం యొక్క అర్థవంతమైన అన్వేషణకు కూడా దోహదపడుతుంది. శ్రీ కృష్ణ జయంతి సందర్భాన్ని మీతో జరుపుకోవడానికి మేము ఎదురుచూస్తున్నాము. సజీవ్ కుమార్ %చీవీ% కోఆర్డినేటర్ 9948037908

# పిక్ మెసేజ్లను నమ్మవద్దు ఎస్పీ రూపేష్.

సంగారెడ్డి **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లాలో రాత్రి వేళలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు పోలీసులు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూర్ రూపేష్ స్పందించారు. సోషల్ మీడియాలో పేర్కొన్న నెంబర్లు తెలంగాణ పోలీసులవి కావని ప్రజలు ఇటువంటి మెసేజ్లను నమ్మవద్దని కోరారు. ప్రజలు వచ్చినటువంటి మెసేజ్లను చూసి దేనికి పడితే దానికి ఫోన్ చేయకూడదని అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సైబర్ నేరగాళ్లు రాత్రివేళలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు వలలు వేసే ప్రయత్నంలో ఉన్నారని అటువంటి మెసేజ్లను ఎప్పుడు ఎవరు నమ్మరాదని ఆయన తప్పుడు మెసేజ్లు ఏవైనా వచ్చినట్టు ఉంటే దగ్గర్లో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ఫోన్లు చేసి ఎవరైనా బెదిరించి తప్పుడు సమాచారం ఇస్తే



అలాంటి వారిపై కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. వారిపై తగినటువంటి చర్య తీసుకుంటామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

నర్సాపూర్, **అగ్రనేత**:నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా వెల్నెస్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క క్యాంప్ లో సుమారు 150 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగిందని వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి లోని హెడ్ క్వార్టర్స్ కి రెఫర్ చేసి కావాల్సిన ట్రీట్మెంట్ అధిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కరుణ జనరల్ మెడిసిన్ , గ్రామ పంచాయతీ సెక్రటరీ మల్లేష్ ,కొండి మల్లేశం,కొండి మల్లయ్య,బాలరాజు,కొత్త నర్సింలు,రాజిపేట




లక్ష్మయ్య,దాసరి కిష్టయ్య, లొంక రుక్కమ్మ , హాస్పిటల్ సిబ్బంది బిక్రమ్ , సైదుల్ , రిన , ప్రభుదాస్ , తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ న్యాయవాదిగా ప్రభు దాన్యం.



సంగారెడ్డి **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా ప్రభు ధాన్యం నియమితులయ్యారు. జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్రన్న శుక్రవారం కలిసి పుష్పగుచ్చం అందించారు. తనకు ప్రభుత్వ న్యాయవాదిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కోర్టు అనుబంధ కోర్టులో ప్రభుత్వం తరఫున తన వాదనలు వినిపిస్తానని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కోర్టులో తమకు ప్రభుత్వ న్యాయవాదిగా నియమి కం కావడం వల్ల సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఇంతమందిలో నాకు ప్రభుత్వ న్యాయ కాదా అవకాశం కల్పించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశం వచ్చినందుకు నేను సంబంధిత కోర్టులలో ప్రభుత్వం తరఫున నా యొక్క సమిష్టి కృషితో పనిచేస్తానని ఆయన తెలిపారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.




సంగారెడ్డి **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: అర్హులైనటువంటి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయరాజ్ మాట్లాడుతూ, రుణమాఫీకి రేషన్ కార్డును 15లోకి తీసుకోవడంతో అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందని తెలిపారు. రుణం తీసుకున్నటువంటి ప్రతి రైతుకు రు-ణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. రుణమాఫీ చేయడంలో అడ్డదిడ్డంగా మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే రైతులు ఒరుకోపోరని ఆయన డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిబంధన లేకుండా రైతులందరికీ రుణమాఫీ కావాలని జిల్లా కలెక్టర్ ముందు ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: అర్హులైనటువంటి





ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయరాజ్ మాట్లాడుతూ, రుణమాఫీకి రేషన్ కార్డును 15లోకి తీసుకోవడంతో అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందని తెలిపారు. రుణం తీసుకున్నటువంటి ప్రతి రైతుకు రు-ణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. రుణమాఫీ చేయడంలో అడ్డదిడ్డంగా మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే రైతులు ఒరుకోపోరని ఆయన డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిబంధన లేకుండా రైతులందరికీ రుణమాఫీ కావాలని జిల్లా కలెక్టర్ ముందు ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

# గురుకుల పాఠశాల భవనం పై నుంచి దూకిన విద్యార్థి

సంగారెడ్డి **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలోని బిజీ గురుకుల పాఠశాల భవనం పై నుంచి విద్యార్థిని వైష్ణవి దూకిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఐదవ తరగతి చదువుతున్న వైష్ణవి విద్యార్థిని గురుకుల పాఠశాల లో ఉండటం ఇష్టం లేక భవనంపై నుంచి దుకినట్లు ప్రిన్సిపల్ రజిని తెలిపారు. రెండు కాళ్లకు తీవ్ర గాయాలైన విద్యార్థిని వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్సిఓ ప్రభాకర్ ప్రమర్శించారు. మనోధైర్యం లేనటువంటి పిల్లలను పాఠశాలలో చేర్పించరాదని ఆయన తెలిపారు. ప్రతిరోజు చాలామంది పిల్లలు విద్యార్థి నీకు చదువుతోపాటు ఆటలు ఆడుకుంటుంటారు ఈమె ఇలాంటి పరిస్థితుల్లో దిగిందోనని అపోలో ఉన్నప్పటికీ ఆమె హాస్టల్లో ఉండకూడదని నిశ్చయించుకొని దొరికినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినికి కాళ్లకు గడ్డి దెబ్బలు తాగినట్లు వైద్యులు తెలిపారు చికిత్స



మెరుగ్గా అందించాలని వైద్యులకు ఆదేశించారు.

# సిద్ధార్థ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం.




**అగ్రనేత** న్యూస్ మెదక్ ప్రతినిధి: ఆంజనేయులు మెదక్ పట్టణంలోని సిద్ధార్థ్ విద్యాసంస్థల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చంద్రయాన్ 3 విజయవంతమై ఏడాది అవుతున్న సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన చంద్రయాన్ 3 నమూనాను ప్రదర్శించారు. అనంతరం విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ. భారతదేశం శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక విద్య, వైద్య పరంగా అవధులు దాటి అంతరిక్షానికి సైతం వెళ్లడానికి సిద్ధమైన నేటి భారతం మనందరికీ గర్వకారణమన్నారు. అజ్ఞానం వంటి విజ్ఞానం వైపు చీకటి నుండి వెలుగు వైపుకు నడిపించేది సైన్స్ అని విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ వైపు మొగ్గు చూపాలని వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి మాట్లాడుతూ. ఖగోళంలో జరిగే అంతరిక్ష మార్పులను గమనిస్తూ, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగుల ధర్నా




సంగారెడ్డి **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అనంతరం సిపిఎస్ పత్రాలను కలెక్టర్ కార్యాలయం ముందు దహనం చేశారు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చినటువంటి సిపిఎస్ విధానం రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆయన వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా సిపిఎస్ విధానాన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి అంజయ్య, సంయుక్త కార్యదర్శి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజలక ఆర్ ఓ .ఆర్ . ప్రయోజకరంగా ఉండేలా చూడాలి




**ప్రజలకు, రైతులకు ప్రయోజనకారిగా ఉండే విధంగా ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**

**అగ్రనేత** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టం 2024 అమలుపై వివిధ వర్గాల ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన చర్చా వేదికలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ . రైతుల ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం అందరితో సమాలోచన చేసి చట్టం తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ చర్చా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన హక్కుల రికార్డు బిల్లు 2024 రూపకల్పన సందర్భంగా న్యాయవాదులు, రైతులు, రైతు సంఘాలు, రైతులు, పదవీ విరమణ చేసిన అధికారులు, సిబ్బంది, మేధావులు ఇలా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయ సేకరణకు చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నూతన చట్టం తేవడం ద్వారా రైతుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం చట్టం రూపకల్పనలో క్షేత్రస్థాయిలో ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవాలని ఈ నూతన ముసాయిదా చట్ట రూపకల్పనలో భాగంగా అభిప్రాయ సేకరణలో ఇచ్చిన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్ట రూపకల్పనలో భాగంగా ప్రభుత్వం అభ్యంతరాలు సలహాలు, సూచనలు కొరకు ప్రభుత్వం వెబ్ సైట్ కూడా అందుబాటులోకి తెచ్చిందని వెబ్సైట్లో కూడా మీ యొక్క సలహాలు సూచనలు ప అందజేయాలని ఆయన సూచించారు. రైతులకు స్వేచ్ఛగా సక్రమంగా హక్కులను కల్పించే చర్యల్లో ఇలాంటి చర్చా వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో , వ్యవసాయ అధికారి గోవింద్ అన్ని మండలాల తాసిల్దారులు, న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు, రైతు సంఘాల నాయకులు, రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ములను ఆశీర్వదించిన చెల్లెమ్మ





**అగ్రనేత** న్యూస్‌లి పుల్కల్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని డీలర్ రవికుమార్ అన్నారు. ఆత్మీయత అనురాగానికి నిలువెత్తు సాక్ష్యం రక్షాబంధన్ అని సోదరా భావానికి సాక్షాత్కారం రాఖీ అన్నారు. శుక్రవారం అన్న రవికుమార్ తమ్ముడు శేఖర్ కు కవిత నివాసంలో రాఖీ కట్టింది .తన అన్న దమ్ములతో కలిసి రక్షాబంధన్ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు .మంగళ హారతులు ఇచ్చి రాఖీ కట్టి మిఠాయి తినిపించింది .ఈ సందర్భంగా చెల్లెలు కవిత మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల తో కలిసి ఇంతటి ఆత్మీయత కనబరచడం ఎంతో అదృష్టమని తమ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపింది .అంతకుముందు శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co